TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 248 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.04.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## తెలంగాణను దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : సీఎం రేవంత్ రెడ్డి

### హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్-2026 - ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందన్న సీఎం - టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు చేనేతలకు జీవితమని వెల్లడి



హైదరాబాద్, అమృత్ తెలంగాణ: 2047 నాటికి తెలంగాణ దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హెచ్?సీసీలోని నోవాటెల్?లో ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్–2026లో పాల్గొన్న సీఎం టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్?ఏలోనే ఉందని అన్నారు. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందన్నారు.

ప్రజల డీఎన్?ఏలోనే ఉంది : నాణ్యమైన వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదని చేనేతలకు జీవితమని చెప్పారు. హైదరాబాద్ హైటెక్స్?లో జరిగిన ఆసియన్ టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్- 2026లో మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మలతో కలిసి సీఎం పాల్గొన్నారు. టెక్స్‌టైల్స్ అనేది రాష్ట్ర ప్రజల డీఎన్?ఏలోనే ఉందన్న సీఎం అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా ఉందని వెల్లడించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా మారడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతామని ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారిందని అన్నారు.

అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులు : చేనేతల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దఎత్తున సహకరిస్తోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల చెప్పారు. చేనేతలకు తమ ప్రభుత్వం చేతినిండా పని కల్పిస్తోందని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయి ఉత్పత్తులను తెలంగాణ నేతన్నలు ఉత్పత్తి చేస్తున్నారని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో గ్లోబల్ ఫ్యాషన్ కారిడార్లు నిర్మిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలి : తాము ప్రపంచస్థాయి ఫ్యాషన్ కారిడార్లు, సర్క్యులర్ హబ్స్‌ను నిర్మిస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఎంత ఉత్పత్తి చేస్తామని అడగొద్దని ఎంత నాణ్యతతో వస్త్రాలు తయారు చేస్తామో చూడాలన్నారు. ఇక్కడ ఒక ఎకో సిస్టమ్‌ను నిర్మిస్తున్నామన్న ఆయన మేడ్ ఇన్ తెలంగాణ అనేది కేవలం లేబుల్ మాత్రమే కాదు అది విశ్వసనీయతకు, నైతిక శ్రమకు భరోసా అని చెప్పారు. చేనేత పరిశ్రమ ఆత్మ దెబ్బతినకుండా తమ ఆర్థిక వ్యవస్థలను వృద్ధి చేసుకోగలమనే భరోసాకు అది ఒక ప్రతీక అని అన్నారు. పర్యావరణ పరిరక్షణే తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యతన్న సీఎం తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

"మా డీఎన్ఏలోనే టెక్స్‌టైల్స్ ఉందని తెలంగాణ ప్రజలు గర్వంగా చెప్పుకోవచ్చు. పోచంపల్లి ఇక్కత్ నుంచి గద్వాల చీరల వరకు, వరంగల్ దురీస్ నుంచి నారాయణపేట చీరల వరకు ప్రసిద్ధి. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు చేనేతలకు జీవితమది. 2047 నాటికి దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. మా దగ్గర అత్యుత్తమ మానవ వనరులు ఉన్నాయి. మనందరం కలిసికట్టుగా ప్రపంచానికే గేమ్ ఛేంజర్‌గా నిలిచే సమగ్ర వస్త్ర పర్యావరణ వ్యవస్థను సృష్టించగలం" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు



రంగారెడ్డి.అమృత్ తెలంగాణ:అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మహిళా సాధికారత కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తోందని తెలిపారు. 99 రోజుల 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎస్‌తోపాటు కలెక్టర్ సి.నారాయణరెడ్డి హాజరయ్యారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. గ్రామ సభలో ఏర్పాటు చేసిన సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖల స్టాల్స్‌ను సీఎస్, కలెక్టర్ సందర్శించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. ప్రజల సమస్యలను సీఎస్, కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ.. 2047-విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ఉద్దేశమని అన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతోపాటు కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేశామన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్టు తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కల్యాణలక్ష్మి చెక్కులు, వికలాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. గ్రామసభ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు శ్రీలత, సురేష్, వనజాత, శ్రీలక్ష్మి, లలితాదేవి, తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భవనాల నిర్మాణం వేగవంతం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో గ్రామీణ మహిళల సాధికారతకు బలమైన మౌలిక వసతులు కల్పించే దిశగా మహిళా సంఘాల భవనాల నిర్మాణం శరవేగంగా కొనసాగుతోంది. ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఈ కార్యక్రమం గ్రామాలన్నింటిలో అమలవుతూ మరో మైలురాయిగా నిలుస్తోంది. ప్రతి గ్రామ పంచాయతీలో మహిళా భవనాల నిర్మాణానికి కనీసం 200 గజాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలతో 12,728 గ్రామ పంచాయతీలు ఉండగా... ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 8,193 స్థలాలను గుర్తించారు. అందులో 6,261 భవనాలకు కలెక్టర్ల నుంచి అనుమతులు లభించగా, 5,017 భవనాల నిర్మాణాలకు అంచనాలు సిద్ధం అయ్యాయి. ప్రస్తుతం జిల్లాల వారీగా పనులు వేగంగా కొనసాగుతున్నాయి.

మంత్రి సీతక్క నిత్య పర్యవేక్షణలో, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ దివ్యా దేవరాజన్ ప్రత్యేక చొరవతో సెర్ప్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య సమన్వయానికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేయడం వల్ల స్థలాల గుర్తింపు నుంచి అనుమతులు, అంచనాలు, నిర్మాణం వరకు అన్ని దశల్లో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు జిల్లాలో పలు గ్రామాల్లో మంత్రి సీతక్క మహిళా భవనాలకు శంకుస్థాపనలు చేశారు. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆత్మకూరు మండలం సర్వేపల్లి గ్రామంలో భవనం ప్రారంభమైంది. రంగారెడ్డి జిల్లాలో కేశంపేట మండలం ఆల్వాల్ గ్రామ పంచాయతీలో కూడా భవనం పూర్తయింది. ఈ మహిళా భవనాలు గ్రామీణ మహిళలకు ఆత్మగౌరవానికి, ఆర్థిక స్వావలంబనకు, పరస్పర ఐక్యతకు ప్రతీకలుగా నిలవనున్నాయి. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి, ఆదాయ వనరుల పెంపు కార్యకలాపాలకు కేంద్రాలుగా మారనున్నాయి. అవసరమైతే మహిళలు తయారు చేసే ఉత్పత్తుల విక్రయ కేంద్రాలుగా కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

ఆర్థిక, సామాజిక బలోపేతానికి కేంద్రాలుగా మహిళా భవనాలు: మంత్రి సీతక్క

"ప్రతి గ్రామంలో మహిళలకు బలమైన వేదిక కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. మహిళా సంఘాల భవనాలు వారి ఆర్థిక, సామాజిక బలోపేతానికి కేంద్రాలుగా మారతాయి. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించుకోవడానికి, ఒకచోట చేరి నిర్ణయాలు తీసుకునే వేదికగా ఇవి ఉపయోగపడతాయి. నిర్దిష్ట కాలంలో భవనాల నిర్మాణాన్ని పూర్తి చేసి మహిళలకు అందుబాటులోకి తీసుకురావాలి...." మంత్రి సీతక్క తెలిపారు.

## గ్రూప్-1పై దాఖలైన పిటిషన్లు కొట్టివేసిన సుప్రీంకోర్టు - తీర్పును స్వాగతిస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్, అమృత్ తెలంగాణ: గ్రూప్-1 ఉద్యోగ నియామకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల రాష్ట్ర ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నట్టు సీఎం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కొలువుల కోసం ఏళ్ల తరబడి ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరట కలిగించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

గ్రూప్-1 అధికారులుగా యువత భాగస్వామ్యం : ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్టశక్తుల కుట్రలను, కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్నిర్మాణంలో తొలి గ్రూప్-1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామన్నారు. గ్రూప్-1 ఉద్యోగాలు పొందిన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసినట్టు సీఎం ప్రస్తావించారు. నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు.

'తెలంగాణ గ్రూప్-1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాను. ఇది ఉద్యోగ నియామకాల పట్ల మా ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నాను. కొలువుల కోసం ఏళ్లకు ఏళ్లు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం వెళ్లదీసిన గ్రూప్-1 ఆశావహులకు ఇది పెద్ద ఊరట. ప్రజా ప్రభుత్వం వచ్చి రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసి, ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్నిర్మాణంలో తొలి గ్రూప్-1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశాం. వారికి మరోసారి నా అభినందనలు. - సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్

'గ్రూప్-1' పిటిషన్లు కొట్టివేసిన సుప్రీంకోర్టు : తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఉద్యోగాల నియామకాల ప్రక్రియలో అవకతవకలు జరిగాయని కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎంపిక ప్రక్రియ, మూల్యాంకనంలో తప్పులున్నాయని, ఈ నోటిఫికేషన్ రద్దు చేసి తిరిగి పరీక్షలు నిర్వహించాలని సుప్రీంకోర్టును కోరారు. నియామకాలు కొనసాగించవచ్చని హైకోర్టు తీర్పునిచ్చిందని, అభ్యర్థుల వాదనలు పరిగణనలోకి తీసుకోకుండా హైకోర్టు తీర్పు వెల్లడించిందని పిటిషన్లో అభ్యర్థులు పేర్కొన్నారు. వీరి వాదోపవాదనలు విన్న జస్టిస్ విక్రమ్నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేసింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో పిటిషన్ను డిస్మిస్ చేసింది.

హైకోర్టు తీర్పును స్వాగతించిన సీఎం : గతంలో గ్రూప్-1 నియామకాలపై హైకోర్టు వెలువరించిన తీర్పును సైతం సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఆ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్ని కుట్రలు పన్నినా న్యాయ పోరాటంలో విజయం సాధించామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన 563 మంది గ్రూప్-1 అభ్యర్థులకు అభినందనలు తెలియజేశారు.

## కల్తీ మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త: సీపీ సజ్జనార్




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: వేసవి వచ్చిందంటే చాలు మామిడి పండ్ల కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే ఈ పండ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో కృత్రిమంగా పండిస్తున్న మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రజలకు కీలక సూచనలు చేశారు. కొందరు స్వార్థపరులైన వ్యాపారులు, కేవలం కాసుల కక్కుర్తితో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సహజ సిద్ధంగా కాకుండా, కాల్షియం కార్బైడ్ వంటి ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి మామిడి కాయలను పండ్లుగా మారుస్తున్నారని ఆరోపించారు. రోడ్డు పక్కన నిగనిగలాడుతూ, ఒకే రకమైన పసుపు పచ్చ రంగులో ఆకర్షణీయంగా కనిపించే పండ్లను చూసి మోసపోవద్దని సూచించారు. సహజంగా పండిన పండు అన్నిచోట్లా ఒకే రంగులో ఉండదని, కానీ రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండు పైన పసుపుగా ఉన్నా లోపల పచ్చిగా, రుచిహీనంగా ఉంటుందని వివరించారు. ఇలాంటి కల్తీ పండ్లను తినడం ప్రాణాంతకం కాగలదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారని సజ్జనార్ తెలిపారు. వీటిని తినడం వల్ల తక్షణమే గొంతు మంట, కడుపులో వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ రసాయనాలు

శరీరంలోకి చేరడం వల్ల దీర్ఘకాలంలో నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు కూడా తలెత్తవచ్చని వివరించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇలాంటి కల్తీ వ్యాపారాలపై హైదరాబాద్ పోలీస్ విభాగం ఉక్కుపాదం మోపుతోందని సజ్జనార్ స్పష్టం చేశారు. ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు గానీ, హెచ్-ఫాస్ట్ వాట్సాప్ నంబర్ 8712661212కు గానీ ఫిర్యాదు చేయాలని కోరారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది..ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి




ముఖ్యమంత్రి బాసర పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ మాజీ మంత్రితో కలిసి పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

నిర్మల్ జిల్లా బాసర ఏప్రిల్ 3అమృత్ తెలంగాణ బాసర ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల ముక్కలు అందించి స్వాగతం పలికారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు సంఘాల బలోపాతానికితన వంతుకృషి

## మున్నూరు కాపు సంఘ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్..



బోసిలో మున్నూరు కాపు సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



బోసి మున్నూరు కాపు సంఘ నాయకులతో ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా తానూర్ ఏప్రిల్ 3అమృత్ తెలంగాణ తనూర్ మండలంలోని భోసి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మున్నూరు కాపు సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తాను రైతు బిడ్డనని పేర్కొంటూ సంఘ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలిపారు.సంఘానికి దశలవారీగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు మరియు సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇండ్ల నిర్మాణం : ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



ఇందిరమ్మ గృహప్రవేశంలో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను సన్మానించిన ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లో అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇండ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్లి తెలియజేశారు.భైంసా మండలం లోని మాంజ్రీ గ్రామం లో కవుదేకర్ మానజీ ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యం తో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. గత పాలకుల హయాంలో పది సంవత్సరాలు ఇండ్లు నిర్మించి ఇవ్వక పోవడం తో పేదలు ఇబ్బందులు పడ్డారన్నారు. అర్హులందరికీ దశల వారిగా ఇండ్లు మంజూరు చేయిస్తానన్నారు. కార్యక్రమం లో సీనియర్ నాయకులు సొలంకి భీమ్రావ్,

మాజీ ఎం. పి. పి. రజాక్, భైంసా మండల బిజెపి అధ్యక్షురాలు దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి,స్థానిక సర్పంచ్ మారుతి, సర్పంచ్ లు సిరం రాజమణి శ్రీనివాస్, సుధాకర్, అశోక్, బెల్ తరోడా సర్పంచ్ సాయినాథ్, మాజీ ఎం. పి. టి. సి. అశోక్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు భూమేష్, మాజీ సర్పంచ్ హన్మాండ్లు,తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలన అందరి బాధ్యత..నర్సాపూర్ మండలంలో గంజాయి వ్యాప్తిని పూర్తిగా అరికట్టేందుకు కఠిన చర్యలు ఎస్సై గణేష్..






రాంపూర్ కిరాణా షాపుల్లో తనిఖీలు గంజాయి నిర్మూలన పై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గణేష్

నిర్మల్ జిల్లా నర్సాపూర్-జి ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని రాంపూర్ గ్రామంలో గల కిరాణా దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించబడినవి. ఈ తనిఖీలలో అనుమానాస్పద కార్యకలాపాలు, నిషేధిత పదార్థాల విక్రయం జరగకుండా కట్టుదిట్టమైన పరిశీలనలు చేపట్టడం జరిగింది. అనంతరం స్థానిక ప్రజలు, వ్యాపారులతో కలిసి గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ఎస్సై గణేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిరోధించేందుకు ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. గంజాయి విక్రయం, వినియోగం గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష్, సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కుస్లీ లో చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి వేడుకలు...



కుస్లీ లో శివాజీ వర్ధంతి వేడుకల్లో భాగంగా విగ్రహానికి పూలమాల వేస్తున్న సర్పంచ్ ప్రవీణ్ పటేల్



నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని కుస్లీ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన యొక్క ఆశయాలను గుర్తుచేసిన సర్పంచ్ ప్రవీణ్ పటేల్, వర్ధంతి వేడుకల కార్యక్రమంలో , ఉప సర్పంచ్ రాజు, వీడీసీ చైర్మన్ భోజన్న, వార్డ్ మెంబర్స్ రాజలింగం, భోజరాం, నాయకులు గంగాధర్, ప్రవీణ్, రవి, నారాయణ్, వినాయక్, నవీన్, లక్ష్మణ్, సుధాకర్, శేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది...


# ముధోల్ నియోజకవర్గానికి మహర్దశ

## 6న సిఎం రాకతో అభివృద్ధి పై ఆశలు

## ఆలయ పునర్నిర్మానం పట్ల భక్తుల్లో ఆనందం

## 180కోట్ల రూపాయల నిధులు బాసర మాస్టర్ ప్లాన్ కు

## 200 కోట్ల రూపాయల నిధులు ముధోల్ ఇంటిగ్రేటెడ్ స్కూలుకు



ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా బాసర ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ దశాబ్ద కాలానికి పైగా అందరి ఆశలు బాసర ఆలయ పునర్నిర్మాణం జరగాలని, ఈనెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసరకు రావడం శంకుస్థాపన చేయడంతో ఇక అమ్మవారి క్షేత్రం లో అభివృద్ధి జరుగుతుందన్న ఆనందం భక్తుల్లో నెలకొంది. గతంలో ఉన్న పాలకులు బాసర ను నిర్లక్ష్యం చేశారని అమ్మవారి క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని శాసనసభ్యుడిగా ఎన్నికైన అప్పటినుంచి పట్టు వదలని విక్రమార్కునిలా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అసెంబ్లీలో పదేపదే ప్రస్తావించడం, ముఖ్యమంత్రి, మంత్రులను కలవడంతో శంకుస్థాపనకు బీజం పడింది. పుష్కరాలపై ముఖ్యమంత్రి నిర్వహించిన అధికారిక సమావేశంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాల్గొనడంతో మరింత ప్రాధాన్యత ఏర్పడింది. బాసరకు నిధులు మంజూరు అయ్యాయని సీఎం తెలియజేయడంతో అక్కడే అధికారిక సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పి, మా ముధోల్ నియోజక వర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇవ్వాలని, నియోజకవర్గం చాలా వెనుకబడిందని, పాఠశాల మంజూరు చేస్తే, మీ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని సీఎంకు విన్నవించడంతో ఆగ మేఘాల మీద ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 200 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడంతో ఎమ్మెల్యే పటేల్ ఒప్పించి,మెప్పించి నియోజకవర్గానికి 380 కోట్ల రూపాయలు తేవడంలో సఫలీకృతుడు అయ్యాడని చెప్పవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హయంలో బాసర ఆలయ పునర్ నిర్మాణం జరగడం, ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు వంటి పనులు పూర్తయితే చిరస్థాయిగా నిలిచిపోతాయి. ముధోల్ లోని ఐ హాస్పిటల్ ముందు ఉన్న 15 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం జరగనుంది. 200 కోట్ల రూపాయల నిధులతో, కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని అంగులతో స్కూల్ ఏర్పాటు కానుంది. హై టెక్నాలజీ తో కూడిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు అయితే ఆ పాఠశాలలో 3 వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తారు. ఈ పాఠశాల ముధోల్ ప్రాంతానికి తలమానికం కానుంది. అదేవిధంగా బాసర ఆలయం రాజగోపురాలు, అత్యధిక హంగులతో ఆలయ నిర్మాణం జరిగితే, అమ్మవారి క్షేత్రానికి మరింత భక్తులు రానున్నారు


# ముఖ్యమంత్రి బాసర పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు



నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ని శాలువాతో సన్మానించిన భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి



నిర్మల్ భైంసా మున్సిపల్ వైస్ చైర్మన్లు ఒకరిని ఒకరు అభినందించుకున్న దృశ్యం

నిర్మల్ జిల్లా బాసర ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి బాసర పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ అప్పాల గణేష్ చక్రవర్తి లు బాసర అమ్మవారిని దర్శించుకొని పర్యటన ప్రాంతలను పరిశీలించారు. అంతకు ముందు మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తిని మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి శాలువాతో సత్కరించారు.

# నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రఘు...



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 03: పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మైత్రి ఆసుపత్రి ప్రారంభోత్సవంలో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ జేవన్ వెంకట్, సునీత దేవి, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, అల్లూరి మహేందర్ రెడ్డి, పల్లి శేఖర్ గౌడ్, దేవేందర్ గౌడ్, రాజన్న, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకుఅండగా దేవేందర్‌రెడ్డి మల్టీ స్పెషాటీ హాస్పిటల్..ఆరోగ్యశ్రీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి : డా దేవేందర్ రెడ్డి


నెలలు నిండని గర్భవతి  అధిక రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుంటే డాక్టర్ దేవేందర్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో తల్లి బిడ్డను కాపాడి ఆ నిరుపేద కుటుంబానికి వెలుగునిచ్చారు

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 3 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా కేంద్రంలో గల డాక్టర్ దేవేందర్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెనరల్ సర్జన్ డాక్టర్ దేవేందర్ రెడ్డి, అన్నారు. ఇటీవల నెలలు నిండని గర్భవతికి అధిక రక్తస్రావం కావడం వల్ల హై రిస్క్ ను వివరించి తల్లి బిడ్డను క్షేమంగా కాపాడారు. ఈ సందర్భంగా శుక్రవారం డివిఆర్ ఆసుపత్రులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుంటాల మండలం అందకూరు గ్రామానికి చెందిన కళ అనే 7నెలల గర్భవతి అధిక రక్తస్రావం కావడంతో కుటుంబీకులు గత నెల ఆరవ తేదీన పట్టణంలో ఒక ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు పేషెంట్ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ గాంధీ కి రిఫర్ చేశారు. హైదరాబాద్ కు వెళ్లే స్తోమత లేక పట్టణంలోని దేవేందర్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చారు. జనరల్ సర్జన్ డాక్టర్ దేవేందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ శైలజ పేషెంట్ ని పరీక్షించి అధిక రక్తస్రావం కావడంతో తల్లి, బిడ్డ పరిస్థితి బాగోలేదని త్వరగా ఆపరేషన్ చేయాలని చెప్పారు. పేషంట్ బంధువులు రిస్క్ ఒప్పుకోవడంతో గత నెల 9న జనరల్ సర్జన్ డాక్టర్ దేవేందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ శైలజ, మత్తు వైద్య నిపుణులు డాక్టర్ అశ్విర్ నేతృత్వంలో ఆపరేషన్ నిర్వహించారు. తల్లికి నెలలు నిండకపోవడంతో తక్కువ బరువు గల (700 గ్రాముల) బాబు ను జన్మించాడు. శిశువు బరువు తక్కువ ఉండడంతో ఆరోగ్యశ్రీ కింద 29 రోజులు చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సతీష్ పర్యవేక్షణలో ఉచితంగా వైద్యం అందించారు. ప్రస్తుతం బాబు 1.500 గ్రాములతో ఆరోగ్యంగా ఉన్నాడన్నారు. ఇదే ఆపరేషన్ వేరే ప్రైవేటు ఆసుపత్రిలలో చేపిస్తే తల్లికి రెండున్నర లక్షలు, బాబు ట్రీట్మెంట్ కి దాదాపు పది లక్షలు ఖర్చు అవుతుందని డివిఆర్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా సేవలు అందించామని తెలిపారు. సకాలంలో ఆపరేషన్ నిర్వహించి ఉచితంగా వైద్య సేవలు అందించి తల్లి బిడ్డలను రక్షించిన దేవేందర్ రెడ్డి, ఇతర వైద్యులను పేషెంట్ కళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బారసాల వేడుకలో పాల్గొన్నా సుజిత్ రావు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ ఏప్రిల్ 03: మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన సుద్దాల భానుప్రకాష్ కూతురి బారసాల వేడుకలో పాల్గొన్నా టీపీసీసీ కల్వకుంట్ల డెలిగేట్ సుజిత్ రావుతో పాటు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్,నాయకులు ఎన్నెడ్ల రాములు,మహబూబ్ ఖాన్,నత్తి లక్ష్మణ్,బైండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య..99వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 03: తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతిని శుక్రవారం జగిత్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి రోడ్డులోని విజయపురిలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం కూడా పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలో సిలిండర్ కొరత..బారులు తీరిన జనం


జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 03: జగిత్యాల


జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలో సొమగిరి ఇండేన్ సిలిండర్ల కొరతతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నెలలో ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న సిలిండర్లు ఇప్పటికే తీసుకున్నట్లు చూపించడం, తమ పేరుతో బుక్ చేసుకున్న సిలిండర్లను ఇతరులకు అమ్ముకుంటున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. పదిహేను రోజులుగా కార్యాలయానికి వస్తున్నా సిలిండర్ ఇంకా అందలేదని చెబుతున్నారు. ప్రతిరోజూ ఉదయం నుండి సిలిండర్ కోసం పడిగాపులు కాయాల్సి వస్తుందని, గంటల తరబడి లైన్లో నిలబడినా సిలిండర్ దొరకడం కష్టంగా మారిందని వాపోతున్నారు. బుక్ చేసుకున్న వాటిని ఇతరులకు విక్రయిస్తున్నారని తెలిపారు.

# దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తి



జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 03: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 99వ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లాలో శుక్రవారం ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళులర్పించారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన కొమురయ్య ఆశయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని నాయకులు తెలిపారు. జగిత్యాల పట్టణ ధర్మపురి రోడ్డులోని విజయపురిలో ఈ కార్యక్రమం జరిగింది.

# గృహప్రవేశానికి హాజరైన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలానికి చెందిన జక్కుల సత్యనారాయణ – కీర్తన గృహ ప్రవేశానికి డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ తో కలిసి హాజరై వారి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . తదితరులు పాల్గొన్నారు

# మూగజీవాలకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి: డా.శివరాజ్

మిడ్జిల్ అమృత్ తెలంగాణ:మూడు నెలలుదాటిన దూడలకు, గేదెలకు, పశువులకు, ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నివారణ టీకాలు నుతప్పనిసరిగా మూగజీవాలకు వేయించాలనిపశు వైద్య డాక్టర్అనుపశివరాజ్ రైతులకుసూచించారు.ఉచిత గాలికుంటునివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వల్లభరావుపల్లి,వస్పుల గ్రామాలలో పశు వైద్య సిబ్బందిచే పాడి పశువులకి మరియు దుక్కి దున్నే పశువులకి,మూడు నెలలు నిండిన ప్రతి పశువుకి ఉచితంగా 345 మూగజీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇచ్చినట్లు ఆయన చెప్పారు.పశువులకు వ్యాధి లక్షణాలు వచ్చినప్పుడు తీవ్రమైన జ్వరం,పాడి పశువులలోపాలఉత్పత్తి గణనీయంగా తగ్గడం,పని సామర్థ్యం తగ్గడం వల్ల గుర్తించవచ్చు అని రైతులకు తెలిపారు.

# ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ బిల్లు ఆమోదం. ఒక చరిత్రాత్మకం : కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు




కోరుట్ల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 03: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఆమోదం పొందిన ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ జవాబుదారీ తనం బిల్లు -2026 చారిత్రాత్మకం అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. తల్లిదండ్రుల పోషణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ చట్టం -2026 బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఫొటోలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి సామాజిక భాధ్యత తోనే ఈ బిల్లు సాధ్యమైనదని కొనియాడారు సీనియర్ సిటిజన్స్ కు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. సీనియర్ సిటిజన్స్ కోరిక మేరకు ప్రహరీ గోడ నిర్మాణం కోసం స్పెషల్ డెవలప్మెంట్ నుండి 3 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని అందుకు సంబంధించిన ప్రోసిడింగ్ పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ కు ఏ సమస్య వచ్చినా తమ నాయకుల దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా శ్రేయస్సు అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు అనంతరం సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణ చట్టం -2007 దీనికి తోడుగా అసెంబ్లీ లో అ మోదించిన ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ బిల్లు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ బిల్లు ఆమోదంతో వృద్ధుల ఆశీస్సులు సీఎం రేవంత్ రెడ్డి పై ప్రభుత్వం పై ఉంటాయన్నారు. ఇట్టి చట్టంతో ఉద్యోగుల ఉపాధ్యాయుల అధికారుల తల్లిదండ్రులకు సత్వర న్యాయం జరుగుతుందని అలాగే అమ్మా నాన్నలను పట్టించుకోని అన్ని వర్గాల కొడుకులకు కూతుర్లకు వారసులకు సైతం సత్వర న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమ అసోసియేషన్ తరపున కోరారు. ఈకార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ తిరుమల వసంత గంగాధర్ సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి ఎండి యాకూబ్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం కోశాధికారి నల్ల లక్ష్మి నారాయణ ఉపాధ్యక్షులు ఎండి సైఫోద్దీన్ రాజయ్య వెంకటేశ్వర రావు మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ లు అన్నం లావణ్య అనిల్ శీలం వేణు గోపాల్ గడ్డమీది పవన్ కోరుట్ల డివిజన్ కార్యవర్గ సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు కోరుట్ల కథలాపూర్ మేడిపల్లి మండలాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతి..నివాళులు అర్పించిన,మాజీ మంత్రి జీవన్ రెడ్డి..





జగిత్యాల అమృత్ తెలంగాణ ఏప్రిల్ 03: జగిత్యాల పట్టణంలో దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆనాడు నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకించి ఉద్యమించిన దొడ్డి కొమరయ్య స్ఫూర్తి ప్రధానం హైదరాబాద్ రాష్ట్రం ఏర్పడిన రోజున మనకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కల సహకారం కావాల్సింది హైదరాబాద్ రాష్ట్రం నుండి తెలంగాణ కల ఏర్పాటు కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడం 56 , 58 సంవత్సరాలు ఒక విధంగా మళ్లీ పరాయి పాలనలో జీవన కొనసాగింపు చేసే పరిస్థితి ఏర్పడిందని భావించక తప్పదు కెసిఆర్ గారు ఉద్యమ నాయకుడిగా తెలంగాణ స్ఫూర్తి నింపే విధంగా ఉద్యమానికి స్ఫూర్తిని ఇవ్వడం తెలంగాణ రాష్ట్ర కల సహకారం కావడం ప్రభుత్వ ఫలాలు అందరికీ చేకూరి పదేలాగా దొడ్డి కొమురయ్య స్ఫూర్తి తో ముందుకు పోవాలి అన్నారు.

# మెట్ పల్లి నృత్య కళాకారులకు అభినందించిన జువ్వాడి నర్సింగ్ రావు




మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 03: శ్రీరామనవమి సందర్భంగా అరుణాచలం దేవస్థానం సౌజన్యంతో ఫిబ్రవరి 27 న ఆలయంలో మెట్ పల్లి పట్టణానికి చెందిన నటరాజ నృత్య కళానియం నుండి పదిమంది చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు బంగారు పథకాలతో సన్మానించగా ఈరోజు మెట్ పల్లి పట్టణంలో నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు. కాంగ్రెస్ పార్టీ లో వివిధ హోదాలో వున్నా నాయకులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గ సభ్యులకు టీఎన్జీవో నాయకుల సత్కారం





జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నవీన్ కుమార్ రాష్ట్రం నాయకులు తిరుమల్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ టీఎస్ జేయు ఆదిలాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ను శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సెంట్రల్ గార్డెన్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాగం సుభాష్, ప్రధాన కార్యదర్శి మెడపట్ల సాయన్న, ఉపాధ్యక్షుడు పసుపుల స్వామి, కోశాధికారి అమృత్ లను టిఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నవీన్ కుమార్ రాష్ట్ర నాయకులు తిరుమల్ రెడ్డి లు పూలమాల శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా అనేక సంస్థలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం చేసే పోరాటాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఇందులో నూతన కార్యవర్గ సభ్యులతోపాటు యూనియన్ సభ్యులు చిట్యాల రాజేశ్వర్ దీపక్ అనిల్ పవర్ ఏ మోహన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ ఆలయాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ లోని రాంపూర్ రోడ్డులో గల బొంబాయి జిన్నింగ్ మిల్లులోని శ్రీకృష్ణ ఆలయాన్ని ఇస్కాన్ ఆధ్వర్యంలో పునర్నిర్మించేందుకు భూమి పూజాది కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ఆలయ ప్రభుజీ ప్రనవనంద అథితులతో ప్రత్యేక పూజలు చేయించారు.

అనంతరం ఆలయ జీర్ణోద్ధరణకు శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి చెందిన మ్యాప్ను ఛైర్పర్సన్ దంపతులు పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవనం కలుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త మహేష్ కుమార్ కేతన్, ప్రముఖులు బండారి సతీష్, మడావి రాజు, బండారి దేవన్న, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వర్యులకు ఘన స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామం వద్ద ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా నిర్వహించనున్ ముఖ్య మంత్రి మరియు ఉప ముఖ్య మంత్రి వర్యుల భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించడానికి వచ్చిన ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ,రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య సలహా దారులు సుదర్శన్ రెడ్డి మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ ప్రేమ్ సాగర్ రావు ను హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ .. అనంతరం సభ ఏర్పాట్లను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## మంత్రి జూపల్లి కృష్ణారావు కు స్వాగతం పలికిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మంత్రి జూపల్లి కృష్ణారావుకు శాలువాతో సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ నెల 6 న బజార్ హత్నూర్ మండలం పిప్పిరి గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణా రావు , మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నేడు విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు, జిల్లా అధికారులు, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ గ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్ నేత బానోత్ ప్రణిత కి సన్మానం చేసిన లంబాడా జె ఏ సి జిల్లా నాయకులు ఆత్మరాం బానోత్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాలో ఈటి వల్ల నూతనంగా నియమించిన జిల్లా కాంగ్రెస్ కమిటీలో డి సి సి కార్యదర్శిగా నియమించిన నార్నూర్ వాస్తవ్యులు తన సమీప బంధువు అయినా బానోత్ ప్రణిత సూరజ్ దంపతులకు లంబాడా జె ఏ సి జిల్లా నాయకులు ఆత్మరాం బానోత్ ఆదిలాబాద్ పట్టణం లోని వారి స్వగృహం యందు మర్యాద పూర్వక కలిసి పూల బొకే అందించి శాలువా తో ఘనంగా సన్మానం చేసి మిఠాయి పంచి శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ లో మరియు ప్రభుత్వం పరంగా నామినేటెడ్ ఉన్నత పదవులు పొంది అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం పరంగా అందె ఫలాలు అందెలా సేవలు అందించాలని లంబాడా సమాజము అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు ఈ కార్యక్రమం లో మాధస్తూ మహేందర్. కావేటి మోహన్. ఆడే రఘునాథ్ భగవండ్లు. గజానంద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

## పిప్పిరి సభకు పకడ్బందీ ఏర్పాట్లు..ఈనెల 6న సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తదితరులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు



హాజరైన కార్యకర్తలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఈనెల 6న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు అనిల్ జాదవ్, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తదితరులతో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి ఈనెల 6న ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించనున్నారని తెలిపారు. బోథ్ నియోజకవర్గంలో సుమారు రూ.1200 కోట్ల వ్యయంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్ స్కూల్కు శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అలాగే బాసర సరస్వతి దేవాలయ అభివృద్ధికి రూ.300 కోట్లు, 2027 గోదావరి పుష్కరాల కోసం రూ.500 కోట్లతో కుంభమేళా తరహాలో ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా రూ.600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నాయని తెలిపారు. సభకు ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

**పిప్పిరి సభను విజయవంతం చేయాలి : మంత్రి వివేక్ వెంకటస్వామి**

ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎక్కడా లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు, పార్టీ శ్రేణులకు సూచించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధికి ఈ సభ మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, తాగునీరు వంటి సౌకర్యాలను సమకూర్చాలని ఆదేశించారు.

**ఉమ్మడి ఆదిలాబాద్ అభివృద్ధిపై సీఎం దృష్టి : ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. సాగునీటి, విద్యా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ సుమారు రూ.600 కోట్ల పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. పిప్రి సభలో కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. పిప్పిరి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు అయితే ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని కోరారు.

**ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈనెల 6న మధ్యాహ్నం 2:00 గంటలకు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి చేరుకుని, అనంతరం సభా ప్రాంగణంలో అభివృద్ధి పనుల శిలాఫలకాలను ఆవిష్కరిస్తారని తెలిపారు. సభలో ప్రసంగంతో పాటు లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ జరుగుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులు, సీఎం కప్ అవార్డుల ప్రదానం, గ్రామ పంచాయతీలకు ఐఎస్ఓ సర్టిఫికేషన్లు అందజేయనున్నట్లు వివరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సూచించారు. పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సభలో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పీవో యువరాజ్ మర్మాట్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెతికా అందం కెవ్వు కేక



కెతికా శర్మ.. పరిచయం అక్కర్లేని అందాల అపరంజి. ఎప్పుడూ మత్తెక్కించే ఫోటోలను సోషల్ మీడియా వేదికగా పంచుకునే ఈ కుర్రది ఎంతో మంది కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిలిస్తోంది. రొమాంటిక్ సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది కెతికా శర్మ. ప్రముఖ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తన కుమారుడు హీరోగా పెట్టి చేసిన ఆ సినిమా అట్టర్ ఫ్లాప్ అయింది. ఆ తర్వాత వైష్ణవ్ తేజ్ తో రంగరంగ వైభవంగా సినిమా చేసింది ఈ బ్యూటీ. ఆ సినిమా కూడా డిజాస్టర్ గా మిగిలిపోయింది. ఈ సినిమాలు ప్రేక్షకులను మెప్పించలేకపోయినా.. కెతికా శర్మ మాత్రం తన అందంతో కుర్రకారును మెప్పిస్తూనే ఉంది. మోడల్ గా ఉన్నప్పుడే ఒక రేంజ్ లో క్రేజ్ సంపాదించుకుంది కెతికా. సినిమాలతో ప్రేక్షకులకు పరిచయం కావడంతో తన అందాల ప్రదర్శన డోసును అమాంతం పెంచేసింది. సినిమాల గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ఈ బ్యూటీ తన అందచందాలను ఆరబోస్తూనే ఉంది. తాజాగా వెల్వెట్ టాప్ వేసుకున్న ఫోటోలను ఈ కుర్రది తన ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ లో పోస్టు చేసింది. అందులో ఈ బ్యూటీ చాలా ఘాటుగా కనిపిస్తోంది. తన ఎద ఎత్తులను లోతులను కొలుచుకోండి అన్నట్లుగా ఫోజులు ఇచ్చింది. రెండు చేతులు పైకెత్తి ఎద సంపదను ఆసాంతం చూపిస్తోంది. రెండు చేతుల పక్క నుండి క్రైపుగా చూస్తూ కుర్రాళ్ల మతి పోగొడుతోంది. సినిమాలతో ఎలాగూ గుర్తింపు రాకపోవడంతో ఇక సోషల్ మీడియానే తన వేదికగా మార్చుకుంది ఈ రొమాంటిక్ బ్యూటీ. తాను ఎలాంటి సినిమాలకైనా రెడీ అన్నట్లుగా ఉంటున్నాయి తన పిక్స్. కేతిక శర్మ మొత్తానికి గ్లామర్ తో మాత్రం కేక పుట్టిస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు అదీ ఇదీ అని కాకుండా అన్ని ఫిల్మ్ ఇండస్ట్రీలతోనూ టచ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. తెలుగు సినిమాల్లో నటించేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. అలాగే ఈ అమ్మడికి తమిళ ఇండస్ట్రీ నుండి కూడా కొన్ని ఆఫర్లు వస్తున్నట్లు తెలుస్తోంది. వీలైతే హిందీ సినిమాల్లోనూ నటించి అక్కడ కూడా జెండా పాతేందుకు సిద్ధంగా ఉంది కేతిక శర్మ.

## అతని ప్రవర్తనతో చాలా భయపడ్డా!



ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. ప్రతీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు కొన్ని నియమాలుంటాయని, అవి అన్ని చోట్లా ఒకేలా ఉండవని ప్రముఖ నటి మాళవికా మోహనన్ తెలిపింది. సౌత్ లో కనిపించాలంటే హీరోయిన్ మరీ సన్నగా ఉండకూడదని, అలా ఉంటే తప్పని శరీరాకృతి విషయంలో తాను ఎన్నో ఛాలెంజెస్ ఎదుర్కొన్నట్టు మాళవికా తెలిపింది. ఒకప్పుడు తనపై ఎన్నో విమర్శలు వచ్చాయని మాళవిక వెల్లడించింది. గతంలో తనపై వచ్చిన విమర్శలు తనను ఎంతగానో బాధించాయని చెప్తూ తనకు ఎదురైన ఓ చేదు అనుభవాన్ని మాళవిక బయటపెట్టింది. ఒకరోజు రాత్రి తాను ఫ్రెండ్స్ తో కలిసి ముంబైలోని లోకల్ ట్రైన్ లో జర్నీ చేశానని, ఆ జర్నీ టైమ్ లో తనని ఒకతని ప్రవర్తన చాలా భయపెట్టిందని మాళవికా మోహనన్ తెలిపింది. మరో సినిమాను ఓకే చేసిన ప్రభాస్ జర్నీ చేస్తున్న టైమ్ లో ఆ కంపార్ట్మెంట్లో తను, తన స్నేహితులు తప్ప ఎవరూ లేరని, ఆ టైమ్ లో ఒకతను తమ కంపార్ట్మెంట్ లోకి వచ్చేందుకు ట్రై చేశాడని, అక్కడున్న గ్లాస్ డోర్ నుంచి తొంగిచూస్తూ ముద్దిస్తావా అని సైగలు చేశాడని, అతని ప్రవర్తన తనను, తన ఫ్రెండ్స్ ను భయపడేలా చేసిందని, ఆ టైమ్ లో అసలేం చేయాలో అర్థం కాలేదని మాళవిక వెల్లడించింది. అలా భయపడుతూ ఉండగా ట్రైన్ మరో స్టేషన్ కు వచ్చిందని, అక్కడ తమ కంపార్ట్మెంట్ లోకి మరికొంత మంది వచ్చాక తమ భయం మొత్తం పోయిందని మాళవిక తెలిపింది. ఇక హీరోయిన్ లుక్స్ విషయంలో కూడా మాళవిక మాట్లాడింది. కొంచెం బరువు పెరిగి నార్త్ లో సినిమా చేయాలనుకుంటే అక్కడ ఛాన్సులు రావని, నార్త్ సినిమా కోసం కొంచెం సన్నబడి తిరిగి సౌత్ కు వస్తే ఇక్కడ బొద్దుగా ఉంటేనే బావుంటావంటారని మాళవిక తనకు ఎదురైన అనుభవాలను చెప్పుకొచ్చింది. దీంతో ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తల్లో కన్ఫ్యూజ్ అయ్యానని, తర్వాత మెల్లిగా సిట్యుయేషన్స్ అర్థమయ్యాయని ఏదేమైనా ఫిట్గా, హెల్తీగా ఉండాలని డిసైడ్ అయినట్టు అమ్మడు తెలిపింది. తన కెరీర్ స్టార్టింగ్ లో సన్నగా ఉన్నానని ఎంతోమంది ట్రోల్ చేశారని, ఆ తర్వాత కొంచెం లావు అయ్యేసరిగా అప్పుడు కూడా తనను విమర్శించారని చెప్పిన మాళవిక దక్షిణాది హీరోయిన్లు ఎక్కువగా బొడ్డు మీదనే ఫోకస్ చేస్తారని, సోషల్ మీడియాలో కూడా బొడ్డు కనిపించేలా దిగిన ఫోటోలనే షేర్ చేస్తారని సంచలన వ్యాఖ్యలు చేసింది మాళవిక.

## హైబ్రిడ్ పిల్లతో అందుకే అందరికీ ఇబ్బంది!

సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. సాయి పల్లవిని సినిమాకు ఒప్పించాలంటే ఎంత కష్టమవుతుంది? అన్నది ఓ సందర్భంలో చందు మొండేటి ఎంతో ఓపెన్ గా చెప్పిన సంగతి తెలిసిందే. ఆమెతో కలిగిన అనుభవాన్ని చందు రివీల్ చేసాడు. ఆ సమయంలో కథ, పాత్రల విషయంలో సాయిపల్లవి రెయిజ్ చేసే డౌట్లు మామూలుగా ఉండవు..ఆమెతో ఎవరు సినిమా తీయాలన్నా? ఒప్పించాలన్నా వాళ్లకు చుక్కలు కనిపిస్తాయన్నారు. సాయి పల్లవిని ఒప్పించడం అంటే? ఏ డైరెక్టర్కి అయినా ఓ సవాల్ గానే ఉంటుందని తన అనుభవాన్ని చెప్పే ప్రయత్నం చేసారు. తాజాగా సాయి పల్లవి కథలను ఎలా ఎంచుకుంటుందో రివీల్ చేసింది ఎలాటి పాత్రలోనైనా దాని లోతెంత అని చూస్తా. ఆ పాత్రలో బరువైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది ఎక్కువగా చూస్తా. దాని మీద నాలో నేనే విశ్లేషణ చేసుకుంటా. నటిస్తే ఎలా ఉంటుంది అన్నది మాత్రం సీరియస్ గా ఆలోచన చేస్తా. అన్నది తర్వాత సంగతి ఆ పాత్ర ద్వారా ప్రేక్షకుల్లో ఎంత వరకూ గుర్తింపు వస్తుందన్నది చూసుకుంటా. ఎందుకంటే ప్రేక్షకులకు నిజాయితీగల కథలు మాత్రమే చెప్పాలి. ఏ పాత్ర పోషించినా అందులో భావోద్వేగానికి ప్రేకేక్షకులు కనెక్ట్ అవ్వాలి. అలా కనెక్ట్ కాలేనప్పుడు ఎంత గొప్ప పాత్ర పోషించినా అది వృద్ధా ప్రయత్నమే అవుతుంది. అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచు కోవడం అన్నది గొప్ప విషయం. కానీ.. అవార్డుల గురించి ఎప్పుడు ఆలోచించను. ప్రేక్షకుల మెప్పు తర్వాత అవార్డులు వస్తే దాన్ని బోనస్ గా మాత్రమే భావిస్తాను. అలా అవార్డులకు రెండో ప్రాధాన్యత ఇస్తానని తెలిపింది. సాయిపల్లవి అందుకే తక్కువ సినిమాలు చేయగల్గింది. నటిగా తనకంటూ కొన్ని పరిమితులు విధించుకుని కొనసాగుతుంది. ప్రకటనల్లో కనిపించదు...గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కోట్లు ఇస్తామన్నా నో ఛాన్స్ అంటూ రిజెక్ట్ చేస్తుంది

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు



ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ బ్లూ

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com